

కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న సీపీ అవినాష్ మహంతి

కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ అవినాష్ మహంతి

హైదర్‌నగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌ను శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సైబరాబాద్ పరిధిలో ఇటీవల ఎంపికైన 77 మంది ట్రైనీ ఎస్సైలు శనివారం కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. వారికి స్టేషన్‌లో కేసులు, వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. నేరాలకు సంబంధించిన ఫైల్స్‌ను పెండింగ్‌లో పెట్టుకోవద్దని, సంబంధిత అంశాలపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ అకాడమీ జాయింట్ డైరెక్టర్ వర్మ, సీబీఐ జాయింట్ డైరెక్టర్ అనురాగ్ కుమార్, బాలానగర్ జోన్ డీసీపీ సురేష్‌కుమార్, ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా ఉత్సవాలకు సదుపాయాలు కల్పిస్తాం



అంబీర్ చెరువు వద్ద ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ, దసరా ఉత్సవాలకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఆల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు వద్ద నిర్వహించే బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే వేడుకలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు. మైదానాన్ని గుంతలు లేకుండా చదును చేసి డస్టింగ్, లైటింగ్, తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, విఠల్, భాస్కర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, నరసింహులు, సిద్దయ్య, రాచందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతు బజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 17, వంకాయ 28, బెండకాయ 35, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 35, కాకరకాయ 23, బీరకాయ 45, క్యాబేజీ 18, బీన్స్ 65, క్యారెట్ 40, గోబి పువ్వు 25, దొండ కాయ 40, చిక్కుడు కాయ 45, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 28, క్యాప్సికం 45, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 9-10, చామగడ్డ 18, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 115, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 80, పర్వల్ రూ.55, పల్లికాయ 50, లోబా 30, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

కాలనీ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్తా

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబర్ 27 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో నెలకొన్న సమస్యలను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసువెళ్లి పరిష్కరిస్తానని బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి యాదవ్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. హనుమాన్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు బస్తీలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, ఆలయ నిర్మాణం చేపట్టాలని బస్తీవాసులు కోరారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ నాయకులు హర్జీత్‌సింగ్, సందీప్, అసోసియేషన్ సభ్యులు రాజుముదిరాజ్, మల్లేష్, బాలరాజు, శిరీష్, శ్రీధర్, ఎల్లేష్, కనుకయ్య యశ్వంత్, మహేష్ పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ కదివరన్ పలని తదితరులు

లక్ష్మణ్ బాపూజీ సేవలు ఆదర్శనీయం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వైతాళికుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ సేవలు ఆదర్శనీయమని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదివరన్ పలని అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం లక్ష్మణ్‌బాపూజీ జయంతిని బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటవానికి అదనపు కలెక్టర్ కదివరన్ పలని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి తెలంగాణ రాష్ట్రసాధన వరకు పోరాడిన మహనీయుడు లక్ష్మణ్‌బాపూజీ అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి ఆశన్న, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సురేందర్, లా ఆఫీసర్ శ్రీధర్, ఎస్‌ఈఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేడు భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు

ఫతేనగర్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలకు అంతా సిద్ధమైంది. వాకర్స్ పార్కులో ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 660 మంది కాలనీ సభ్యులు అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు. అధ్యక్ష పదవి కోసం కందగట్ల భిక్షపతి నేత (ఆటో గుర్తు), పి.నాగిరెడ్డి (పెద్దపులి గుర్తు) పోటీ పడుతున్నారు. ఒక్కో ప్యానెల్‌లో 9 మంది సభ్యులున్నారు. కొన్ని సంవత్సరాలుగా కాలనీ సంక్షేమ సంఘానికి అధ్యక్షుడిగా నాగిరెడ్డి, కార్యదర్శిగా భిక్షపతి పనిచేశారు. ఎన్నికలు పూర్తయిన వెంటనే కౌంటింగ్ చేపట్టి విజేతల పేర్లను ప్రకటించనున్నారు.

కూకట్‌పల్లిలో వాక్‌థాన్

- వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అమోర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో..



వాక్‌థాన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 27 (ఆంధ్ర జ్యోతి): వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అమోర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం వాక్‌థాన్, కార్డియో అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. కూకట్‌పల్లిలోని అమోర్ ఆస్పత్రి నుంచి ప్రారంభమైన వాక్‌థాన్, ఐడీఎల్ లేక్ రోడ్ మార్గంలో 5 కిలోమీటర్ల వరకు వెళ్లి తిరిగి ఆస్పత్రి క్యాంపస్ వద్దకు చేరింది. ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ బి రెడ్డి మాట్లాడుతూ.. మనకు చికిత్స ఎంత ముఖ్యమో నివారణ కూడా అంతే ముఖ్యమన్నారు. కార్డియో అవగాహన శిబిరంలో ఉచిత కన్సల్టేషన్లు, స్క్రీనింగ్స్, కార్డియాలజిస్టులతో ఇంటరాక్టివ్ సెషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఆల్విన్‌కాలనీ డివిజన్ రాఘవేంద్ర నగర్‌లో లలితాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



మూసాపేటలో లలితాదేవిగా దర్శనమిస్తున్న రేణుక ఎల్లమ్మ



ప్రగతినగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, జిట్టా సునీల్‌కుమార్ యాదవ్ తదితరులు



విజయదుర్గా రామలింగేశ్వర ఆలయంలో పూజల్లో పాల్గొన్న విజయకుమార్ చౌదరి, రామస్వామి, కేపీఎస్ రామారావు, వాసు తదితరులు

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



ఫిరోజ్‌గూడ కనకదుర్గ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మండపంలో పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య తదితరులు



ఫతేనగర్ కనకదుర్గమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్‌లో జిట్టా సునీల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో దుర్గామాతను స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి దర్శించుకున్నారు. కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ విజయదుర్గా రామలింగేశ్వర ఆలయంలో లలితా త్రిపురసుందరీదేవికి ఆలయ కమిటీ నిర్వాహకులు, కాలనీవాసులు పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రజాప్రతిధులు, పలు పార్టీలకు చెందిన నాయకులు అమ్మవారికి పూజలు నిర్వహించారు.



కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నేత బండి రమేష్ తదితరులు



హస్మత్‌పేట చౌరస్తా అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని



ఎల్లమ్మబండలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న అధికారులు

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

హైదర్‌నగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మానవతావాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం ఆయన జయంతిని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమలో రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, రామకృష్ణగౌడ్, గణేష్, మహమ్మద్, కరీం, అంజనేయులు, ప్రకాశ్, శివశంకర్, విష్ణు, రాములు, వెంకటేశ్వర్లు, నవీన్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో..

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ చిన్నారెడ్డి, ఈఈలు రమేష్, గోవర్ధన్ గౌడ్, డీసీలు ఇస్లావత్ సేవ, బండి గంగాధర్, ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



కూకట్‌పల్లి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బోయినపల్లి డివిజన్ డీఈ గోపాల్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడిన ఏఈలు, ఉద్యోగులు, సిబ్బంది

ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో బతుకమ్మ సంబరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. కూకట్‌పల్లి గ్రామంలోని దాసాంజనేయ దేవస్థానం సమీపంలో వారం రోజుల క్రితం ప్రారంభమైన బతుకమ్మ వేడుకల్లో మహిళలు, యువతులు, చిన్నారులు ఎంతో ఉత్సహంగా పాల్గొంటున్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలు ఎంతో ఉత్సహంగా సంబరాలు చేసుకుంటున్నారు.



శ్రీశైలంలో వసతిగృహం శిలాఫలకాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



మల్లన్న సన్నిధిలో ఎమ్మెల్యే కృష్ణారావుతో కార్పొరేటర్ శ్రీనివాసరావు, కేపీహెచ్‌బీ వాసులు

మల్లన్న ఆశీర్వాదంతోనే మూడుసార్లు గెలిచా

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీర్వాదంతో కూకట్‌పల్లి ప్రజలు తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం శ్రీశైలంలో తన తండ్రి పేరుతో నిర్మించిన వసతి గృహాన్ని ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌తో పాటు కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్‌లు, బీఆర్‌ఎస్ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వసతి గృహం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మల్లికార్జు స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో పాటు బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న కార్పొరేటర్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ నుంచి వెళ్లిన బృందం శనివారం శ్రీశైలంలో మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే కృష్ణారావు తండ్రి పేరిట నిర్మించిన వసతి గృహం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల నుంచి అసోసియేషన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

వైన్ షాపుల లైసెన్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం



వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ సీఐ యాదయ్య

బాలానగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని వైన్ షాపుల లైసెన్స్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ సీఐ/బాలానగర్ ఎక్సైజ్ (ఇన్‌చార్జి) సీఐ టి.యాదయ్య పేర్కొన్నారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్‌కే ఫయాజొద్దీన్ సూచనల మేరకు సీఐ దుకాణాలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మేడ్చల్‌లో మొత్తం 118 మద్యం దుకాణాలు ఉన్నాయన్నారు.

కేటాయింపులు ఇలా..

బాలానగర్‌లో 42, కుత్బుల్లాపూర్‌లో 47, మేడ్చల్‌లో 29 వైన్ షాపులు ఉన్నట్లు తెలిపారు. బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 42 వైన్ షాపుల్లో 2 షాపులను షెడ్యూల్ కులాల వారికి, కుత్బుల్లాపూర్‌లోని 47 షాపుల్లో 5 గౌడ, ఒకటి ఎస్టీ, ఒకటి షెడ్యూల్ కులాల వారికి, మేడ్చల్‌లోని 29 షాపుల్లో 6 గౌడ, 2 షెడ్యూల్ కులాల వారికి కేటాయించినట్లు వెల్లడించారు. కేటాయింపులు పోగా మిగిలినవి జనరల్ కేటగిరీ కిందకి వస్తాయన్నారు. ఈ నెల 26 నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలైందని, ఆసక్తి గలవారు అక్టోబరు 18న సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అక్టోబరు 23న ఉప్పల్ ఫిర్జాదిగూడ ఇందిరానగర్ కాలనీ సాయినగర్‌లో ఉన్న శ్రీ పలానీ కన్వెన్షన్‌లో కలెక్టర్, ఉన్నతాధికారుల సమక్షంలో లక్కీడ్రా తీసి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. లక్కీడ్రా ద్వారా వైన్ షాపులను దక్కించుకున్న అభ్యర్థుల లైసెన్స్ డిసెంబరు 1, 2025 నుంచి 30-11-2027 వరకు ఉంటుందని ఆయన వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం 8712658727, 8712658741 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు.



27కేపిపి106లో.. రాజీవ్‌గాంధీ నగర్‌లోని ఆంధ్రజ్యోతి ప్రింటింగ్ ప్రెస్ కార్యాలయంలోని దుర్గా మాతకు ప్రకటనల విభాగం జీఎం బి.శివప్రసాద్ శనివారం పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ప్రొడక్షన్ మేనేజర్ శేఖర్, డీజీఎం రామ్‌ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ భానుప్రకాష్, ఎలక్ట్రికల్ విభాగం రాజు, ప్రొడక్షన్ విభాగం సింహాచలం పాల్గొన్నారు. అసిస్టెంట్ మేనేజర్ ప్రత్యేక పూజలు చేశారు.

బోరబండ రైల్వేస్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైళ్ల సమాచారం

అల్లాపూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదాబాద్, ఫలక్‌నుమా(వయా సికింద్రాబాద్) వైపునకు సమయ సూచికలు, రైల్వే స్టేషన్‌లో అధికారులు ఇచ్చిన సమాచారం. ++ గుర్తు కలిగిన ట్రైన్ సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. && గుర్తు కలిగినవి కొత్తగా, అంటే 20-04-2025 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు కావడం, సమయ సూచికలో మార్పుల కోసం స్టేషన్ అధికారులను సంప్రదించగలరు.

లింగంపల్లి వైపు:

ఉదయం: 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12

మధ్యాహ్నం: 12:01&&

సాయంత్రం: 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 27:22, 27:15++

రాత్రి: 20:11, 20:22, 20:42++, 28:02, 28:07, 28:41&&, 28:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++

అర్ధరాత్రి: 00:17

ఫలక్‌నుమా వైపు

ఉదయం: 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&

సాయంత్రం: 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 27:36

రాత్రి: 20:11&&, 20:16++, 28:41, 28:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు: (వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీకాపూల్)

ఉదయం: 07:20, 08:15, 10:05

సాయంత్రం: 16:20++&&, 17:30, 27:10

రాత్రి: 20:13, 29:25

మేడ్చల్‌కు (వయా బేగంపేట, సంజీవయ్య పార్కు, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, సఫిల్‌గూడ, రామకిష్టాపురం, అమ్ముగూడ, అల్వాల్, బొల్లారం, గుండ్లపోచంపల్లి, గౌడవల్లి)..

ఉదయం: 10:26

సాయంత్రం: 18:46

ఘట్‌కేసర్‌కు (వయా ఫిరోజ్‌గూడ, సుచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి)..

సాయంత్రం: 17:36

మీకోసం

జలమండలి అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జలమండలి ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్ అధికారుల సమాచారం. తాగునీటి సరఫరాతో పాటు భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఏం ఉన్నా అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి పరిష్కారం కోరవచ్చు. సంబంధిత సెక్షన్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్లు స్పదించకుంటే జనరల్ మేనేజర్ ఎస్.హరిశంకర్‌ను 8790729993 నంబర్‌లో సంప్రదించవచ్చు.

కూకట్‌పల్లి సబ్ డివిజన్-1

కూకట్‌పల్లి సెక్షన్ మేనేజర్ డి.సతీష్ కుమార్: 7995660980
భాగ్యనగర్ సెక్షన్ మేనేజర్ ఆర్.ప్రియాంక: 9154866653
వివేకానందనగర్ సెక్షన్ మేనేజర్ ఆర్.ప్రియాంక: 9154866653
ఎల్లమ్మబండ సెక్షన్ మేనేజర్ కె.జాన్సీ: 9154866654
డిప్యూటీ జనరల్ మేనేజర్ టి.నాగప్రియ: 9989996001

భరత్‌నగర్ సబ్ డివిజన్-2

మూసాపేట్ సెక్షన్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్: 9154866652
భరత్‌నగర్ సెక్షన్ మేనేజర్ సయ్యద్ అబ్దుల్ జాకీ: 9989999220
మోతీనగర్ సెక్షన్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్: 9154866652
గాయత్రీనగర్ సెక్షన్ మేనేజర్ పి.అన్వేత్ కుమార్: 8790011922
డిప్యూటీ జనరల్ మేనేజర్ శివకుమార్: 9989995270

కేపీహెచ్‌బీ సబ్ డివిజన్-3

బాలానగర్ సెక్షన్ మేనేజర్ ఆర్.అనిల్‌కుమార్: 9154866650
కేపీహెచ్‌బీ సెక్షన్ మేనేజర్ పి.శ్రీకాంత్‌రెడ్డి: 9154297408
బాలాజీనగర్ సెక్షన్ మేనేజర్ ఎం.వైష్ణవి: 9154866651
హస్మత్‌పేట్ సెక్షన్ మేనేజర్ యాదయ్య: 9154297400
డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎండీ శంషీర్: 9989992496



అంబీర్ చెరువు వద్ద ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

బతుకమ్మ, దసరా ఉత్సవాలకు సదుపాయాలు కల్పిస్తాం

హైదర్‌నగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ, దసరా ఉత్సవాలకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఆల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు వద్ద నిర్వహించే బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే వేడుకలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు. మైదానాన్ని గుంతలు లేకుండా చదును చేసి డస్టింగ్, లైటింగ్, తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, విఠల్, భాస్కర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, నరసింహులు, సిద్దయ్య, రాచందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న సీపీ అవినాష్ మహంతి

కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ అవినాష్ మహంతి

హైదర్‌నగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌ను శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సైబరాబాద్ పరిధిలో ఇటీవల ఎంపికైన 77 మంది ట్రైనీ ఎస్సైలు శనివారం కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. వారికి స్టేషన్‌లో కేసులు, వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. నేరాలకు సంబంధించిన ఫైల్స్‌ను పెండింగ్‌లో పెట్టుకోవద్దని, సంబంధిత అంశాలపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ అకాడమీ జాయింట్ డైరెక్టర్ వర్మ, సీబీఐ జాయింట్ డైరెక్టర్ అనురాగ్ కుమార్, బాలానగర్ జోన్ డీసీపీ సురేష్‌కుమార్, ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చందానగర్, సెప్టెంబర్ 27 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. హఫీజ్‌పేట్ హుడాకాలనీ హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

నిథమ్‌కు ఉత్తమ ప్రభుత్వ విద్యా సంస్థ అవార్డు

రాయదుర్గం, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్(నిథమ్) ఉత్తమ ప్రభుత్వ విద్యాసంస్థ అవార్డు గెలుచుకుంది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవం 2025లో భాగంగా టూరిజం కాన్సెప్ట్‌లో నిథమ్‌కు ఉత్తమ ప్రభుత్వ విద్యాసంస్థగా గుర్తింపు లభించిందని నిథమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ చేతుల మీదుగా డీన్ డాక్టర్ నీరజ్ గోహిల్, నిథమ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కె.గణేష్ అవార్డు అందుకున్నారు.



అనురాధను పరామర్శిస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకులు

అనురాధకు పరామర్శ

గచ్చిబౌలి,సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్ సతీమణి అనురాధను శనివారం ఆర్ఎస్ఎస్ నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, స్థానికులు పాల్గొన్నారు.



లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ కదివరన్ పలని తదితరులు

లక్ష్మణ్ బాపూజీ సేవలు ఆదర్శనీయం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వైతాళికుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ సేవలు ఆదర్శనీయమని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదివరన్ పలని అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం లక్ష్మణ్‌బాపూజీ జయంతిని బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటవానికి అదనపు కలెక్టర్ కదివరన్ పలని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి తెలంగాణ రాష్ట్రసాధన వరకు పోరాడిన మహనీయుడు లక్ష్మణ్‌బాపూజీ అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆశన్న, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సురేందర్, లా ఆఫీసర్ శ్రీధర్, ఎస్ఈఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

3న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 'దత్తన్న అలయ్‌బలయ్'

హైదరాబాద్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): దసరా సందర్భంగా అక్టోబరు 3న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 'దత్తన్న అలయ్‌బలయ్' నిర్వహిస్తున్నట్లు అలయ్‌బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయలక్ష్మి తెలిపారు. దసరా సమ్మేళనం-2025 పేరిట జరుగనున్న ఈ వేడుకలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాజకీయ పార్టీల అగ్రనేతలు, వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్నారని ఆమె వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.



లలితా త్రిపురసుందరీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన ఎంఐజీ కాలనీ పోచమ్మతల్లి



త్రిపురసుందరీదేవి అవతారంతో దర్శనమిచ్చిన దుర్గాదేవి



ఎంఐజీ ఫేజ్-1లో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారు



ఆల్విన్‌కాలనీ డివిజన్ రాఘవేంద్రనగర్‌లో లలితాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



జీపీఆర్ఏ క్వార్టర్స్ రాజరాజేశ్వరి ఆలయంలో మహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు

వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు



శివాజీనగర్‌లో అమ్మవారి మండపంలో పూజల్లో పాల్గొన్న ప్రీతం



మదీనాగూడలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



తారానగర్‌లో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

భెల్‌కాలనీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్, ఎంఐజీకాలనీ, శివారు ప్రాంతాల్లో వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని కనకదుర్గాదేవి ఆలయంలో శనివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులు దర్శనమిచ్చారు. ఎంఐజీ కాలనీలోని పోచమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి విశేషపూజలు నిర్వహించి లలితా త్రిపురసుందరీదేవి అవతారంలో అలంకరించి విశేష ఉత్సవం నిర్వహించారు. భెల్ టౌన్‌షిప్‌లోని యోగేశ్వరస్వామి దేవాలయం, బ్రాహ్మణ సంక్షేమ భవనం, కామాక్షి అమ్మవారి ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

హైదర్‌నగర్ పరిధిలో..

హైదర్‌నగర్, సెప్టెంబరు .27 (ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి ఉత్సవాలను హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఆలయాలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల వద్ద అమ్మవారిని శనివారం వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

జీపీఆర్ఏ క్వార్టర్స్‌లో..

రాయదుర్గం, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవారిని మహాలక్ష్మీదేవి అలంకరణలో అలంకరించి పూజలు చేశారు.

మసీద్‌బండలో..

గచ్చిబౌలి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ మసీద్‌బండలో జరుగుతున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గాంధీ, ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా తారానగర్, ఓల్డ్ లింగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ శనివారం పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను సన్మానించారు. రాజుయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, అనిల్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకోం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- అపర్ణ కన్‌స్ట్రక్షన్స్‌పై ఆగ్రహం

గచ్చిబౌలి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ మసీద్‌బండలోని ప్రభుపాద లేఔట్ కాలనీలోని వరద నీటి కాల్వకు అడ్డుగా అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ వారు గోడ నిర్మించారు. దీనివల్ల వరదనీరు వెళ్లక పోవడంతో కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. విషయం తెలుసుకున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఈ ప్రాంతాన్ని పరిశీలించి నాలా ప్రవాహానికి అడ్డుగా ఉన్న గోడను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న ఎన్నో ఏళ్ల సమస్య నేటితో తీరుతుందని, వర్షం పడిన ప్రతీసారి కాలనీ ముంపునకు గురవుతుందన్నారు. అపర్ణ వాళ్లు ఎక్కడ ఉంటే అక్కడ చుట్టుపక్కల కాలనీల వాసులకు ఇబ్బందులు తప్పట్లేదని, వారి అవసరాలకు అనుగుణంగా నాలాను మలుపు తిప్పడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అపర్ణ వాళ్లు మసీదుబండ, గోపన్‌పల్లి, గంగారంలోనూ నాలాలను మళ్లించి నిర్మాణాలు చేపట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇలా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాజుయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, చింతకింది రవీందర్‌గౌడ్, రాములు పాల్గొన్నారు.



నాలాకు అడ్డుగా కట్టిన గోడను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

వైన్ షాపుల లైసెన్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

బాలానగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని వైన్ షాపుల లైసెన్స్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ సీఐ/బాలానగర్ ఎక్సైజ్ (ఇన్‌చార్జి) సీఐ టి.యాదయ్య పేర్కొన్నారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్‌కే ఫయాజొద్దీన్ సూచనల మేరకు సీఐ దుకాణాలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మేడ్చల్‌లో మొత్తం 118 మద్యం దుకాణాలు ఉన్నాయన్నారు.

కేటాయింపులు ఇలా..

బాలానగర్‌లో 42, కుత్బుల్లాపూర్‌లో 47, మేడ్చల్‌లో 29 వైన్ షాపులు ఉన్నట్లు తెలిపారు. బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 42 వైన్ షాపుల్లో 2 షాపులను షెడ్యూల్ కులాల వారికి, కుత్బుల్లాపూర్‌లోని 47 షాపుల్లో 5 గౌడ, ఒకటి ఎస్టీ, ఒకటి షెడ్యూల్ కులాల వారికి, మేడ్చల్‌లోని 29 షాపుల్లో 6 గౌడ, 2 షెడ్యూల్ కులాల వారికి కేటాయించినట్లు వెల్లడించారు. కేటాయింపులు పోగా మిగిలినవి జనరల్ కేటగిరీ కిందకి వస్తాయన్నారు. ఈ నెల 26 నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలైందని, ఆసక్తి గలవారు అక్టోబరు 18న సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అక్టోబరు 23న ఉప్పల్ ఫిర్జాదిగూడ ఇందిరానగర్ కాలనీ సాయినగర్‌లో ఉన్న శ్రీ పలానీ కన్వెన్షన్‌లో కలెక్టర్, ఉన్నతాధికారుల సమక్షంలో లక్కీడ్రా తీసి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. లక్కీడ్రా ద్వారా వైన్ షాపులను దక్కించుకున్న అభ్యర్థుల లైసెన్స్ డిసెంబరు 1, 2025 నుంచి 30-11-2027 వరకు ఉంటుందని ఆయన వెల్లడించారు. వివరాల కోసం 8712658727, 8712658741 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు.



బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు



బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఏలూరు ఎంపీ మహేష్‌కుమార్ యాదవ్

ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు

హైదర్‌నగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల చైర్మన్ కొరదల నరేష్, డైరెక్టర్ కె.లావణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు పూలతో పేర్చిన బతుకమ్మలను ఓ చోట ఉంచి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడిపాడి సందడి చేశారు. కార్యక్రమంలో డీన్ మౌనిక, ప్రిన్సిపాల్ బీఎస్ రాజేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓల్డ్ హఫీజ్‌పేట్‌లో..

మియాపూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలంతా ఓ చోట చేరి ఆటపాటలతో, కోలాటాలతో తొమ్మిది రోజుల పాటు ఆనందంగా జరుపుకొనే తెలంగాణ పండుగ బతుకమ్మ అని ఏలూరు ఎంపీ పుట్ట మహేష్‌కుమార్ యాదవ్ అన్నారు. ఓల్డ్ హఫీజ్‌పేట్‌లోని బీఎల్‌వై హోమ్స్ వద్ద బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడబిడ్డల ఆరాధనగా నిలిచిన బతుకమ్మ పండుగ ప్రతీ ఇంటికి ఆనందం, సుభిక్షం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు.



గుండె పరీక్షలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేర్ ఆస్పత్రి వైద్యులు

రేపు కేర్ ఆస్పత్రిలో ఉచితంగా గుండె పరీక్షలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఈ నెల 29న మలక్‌పేటలోని కేర్ ఆస్పత్రిలో గుండె ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. గుండె వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను మలక్‌పేట కేర్ ఆస్పత్రిలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మలక్‌పేటలోని కేర్ ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. ఉచిత గుండె ఆరోగ్య పరీక్ష ప్యాకేజీలో ఈసీజీ, 2డీ ఏకో, టీఎంటీ పరీక్షలతో పాటు కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్ కూడా ఉచితంగా అందిస్తామని తెలిపారు. అదనంగా యాంజియోగ్రామ్ అవసరమని డాక్టర్ సూచించిన వారికి తగ్గింపు ధరలో ఈ పరీక్ష అందుబాటులో ఉంటుందని తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే వైద్య శిబిరంలో గుండె సమస్యలకు సంబంధించిన సంకేతాలు కనిపిస్తున్నవారు కూడా పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

హైదర్‌నగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మానవతావాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం ఆయన జయంతిని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమలో రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, రామకృష్ణగౌడ్, గణేష్, మహమ్మద్, కరీం, ఆంజనేయులు, ప్రకాశ్, శివశంకర్, విష్ణు, రాములు, వెంకటేశ్వర్లు, నవీన్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మబండలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

జోరుగా 'సీతాఫలం' విక్రయాలు

భెల్‌కాలనీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి అందించిన మధుర ఫలాల్లో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేది సీతాఫలం. ప్రకృతి సహజ సిద్ధమైన, రసాయనాలు లేని పండు సీతాఫలం.ఈ పండుకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. కేవలం సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో మాత్రమే అందుబాటులో ఉండే ఈ మధుర ఫలాన్ని ఇష్టపడని వారంటూ ఉండరు. అడవులు, గుట్టల్లో కనిపించే ఈ చెట్లను పలువురు రైతులు పంటపొలాల గట్లున పెంచుతున్నారు. కేవలం రెండు నెలలు మాత్రమే విరివిగా దొరికే ఈ పండు ఎంతోమంది కూలీలకు, చిన్నకారు రైతులకు ఉపాధి కల్పిస్తుంది. ఈసారి విస్తారంగా వర్షాలు కురవడంతో శేరిలింగంపల్లి మార్కెట్‌కు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో కాయలు వస్తున్నాయి.





లింగంపల్లి మార్కెట్‌లో జరుగుతున్న సీతాఫలాల విక్రయాలు

జోరందుకున్న అమ్మకాలు..

శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూర్, జహీరాబాద్ తదితర ప్రాంతాల నుంచి రైతులు లోకల్ రైలులో వచ్చి ఉదయం 6 గంటలకే ఇక్కడి మార్కెట్‌కు చేరుకుంటున్నారు. ప్రతి రోజూ దాదాపు 300 గంపలు మార్కెట్‌కు వస్తుండగా సాయంత్రానికి 250 గంపల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. పండు సైజును బట్టి డజన్ రూ.120 నుంచి రూ.250 వరకు పలుకుతున్నాయి. దీంతో లింగంపల్లి మార్కెట్‌లో రోజుకు రూ.లక్షకు పైగా వ్యాపారం జరుగుతోంది. సీతాఫలంలో సీ విటమిన్, మెగ్నీషియం, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండడంతో ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. షుగర్, చర్మ సమస్యలు తగ్గించడంతో పాటు కళ్లకు చాలా మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. లింగంపల్లి మార్కెట్‌తో పాటు కాలనీల్లో జరుగుతున్న సంతల్లో సైతం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.



వాక్‌థాన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు

కూకట్‌పల్లిలో వాక్‌థాన్

- వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అమోర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో..

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అమోర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం వాక్‌థాన్, కార్డియో అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. కూకట్‌పల్లిలోని అమోర్ ఆస్పత్రి నుంచి ప్రారంభమైన వాక్‌థాన్, ఐడీఎల్ లేక్ రోడ్ మార్గంలో 5 కిలోమీటర్ల వరకు వెళ్లి తిరిగి ఆస్పత్రి క్యాంపస్ వద్దకు చేరింది. ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ బి రెడ్డి మాట్లాడుతూ.. మనకు చికిత్స ఎంత ముఖ్యమో నివారణ కూడా అంతే ముఖ్యమన్నారు. కార్డియో అవగాహన శిబిరంలో ఉచిత కన్సల్టేషన్లు, స్క్రీనింగ్స్, కార్డియాలజిస్టులతో ఇంటరాక్టివ్ సెషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మద్యం షాపులకు దరఖాస్తుల ఆహ్వానం

- మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ యూనిట్ పరిధిలో 118 దుకాణాలు
- ఎస్సీకి-5, ఎస్టీకి-1, గౌడ్‌లకు-11 కేటాయింపు
- దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలు
- అక్టోబరు 18 చివరి తేదీ


ఎక్సైజ్ సీఐ యాదగిరి

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ యూనిట్ పరిధిలోని మద్యం దుకాణాల నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ సీఐ యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 2025 నుంచి 27 వరకు తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ ప్రకారం మేడ్చల్ యూనియట్ పరిధిలో 118 మద్యం షాపులు ఉన్నాయని, వీటికి ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని, ఒక్కో దరఖాస్తుకు రూ. 3 లక్షలు (నాన్ రిఫండ్ బుల్) చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా ఎక్సైజ్ యూనిట్ పరిధిలో బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో-42, కుత్బుపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో-47, మేడ్చల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో-29 మద్యం షాపులు ఉన్నాయన్నారు. ఇందులో బాలానగర్ స్టేషన్ పరిధిలో -2 షాపులు ఎస్సీలకు కేటాయించగా, కుత్బుపూర్ స్టేషన్ పరిధిలో ఒక షాపు ఎస్సీకి, ఒకటి ఎస్టీకి, 5 గౌడ్ సామాజిక వర్గానికి కేటాయించగా , మేడ్చల్ స్టేషన్ పరిధిలో 6 గౌడ్ సామాజిక వర్గానికి, ఎస్సీలకు 2 కేటాయించారన్నారు. అక్టోబరు 18వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆయా స్టేషన్ల పరిధిలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

దరఖాస్తుతో ఇవి జత చేయాలి..

రూ.3 లక్షల డీడీ లేదా చలాన్, ఆధార్‌కార్డు, పాన్ కార్డు, 3 కలర్ పాస్ పోర్టు సైజ్ ఫొటోలు, ఎస్సీఎస్టీ, బీసీ గౌడ కులస్తులు కుల ధృవీకరణ పత్రం.

పండక్కి ఊరెళ్తున్నారా? ఈ జాగ్రత్తలు పాటించండి

- సూరారం సీఐ సుధీర్‌కృష్ణ



గాజులరామారం, సెప్టెంబరు 27 (ఆంధ్ర జ్యోతి) : దసరా పండక్కి ఊరెళ్లే వారు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే దొంగతనాలు జరగకుండా చూడవచ్చని సూరారం పోలీస్ స్టేషన్ సీఐ సుధీర్ కృష్ణ తెలిపారు. పండుగ నేపథ్యంలో ఆయన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లే వారు ఈ విషయాన్ని ముందుగా స్థానిక పోలీసు స్టేషన్‌లో తెలియజేయాలన్నారు . అలా చేస్తే దొంగతనం జరకుండా మీ ఇంటిపై పోలీసులు ఓ కన్నేసి ఉంచుతారన్నారు. ఊరుకెళ్లే సమయంలో ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు ఇంట్లో పెట్టకుండా బ్యాంకు లాకర్లలో భద్రపర్చు కోవాలని, బీరువా తాళాలు బట్టల కింద, ఇంట్లో పెట్టవద్దని, వాహనాల తాళాలు కూడా వెంట తీసుకోవాలన్నారు. నాణ్యమైన తాళం కప్పలను మాత్రమే వాడాలని సూచించారు. ఇంటి తలుపులకు సెంట్రల్ లాక్ వేయాలని, బయట గొళ్లె పెట్టకపోవడం మంచిదన్నారు. ఇంట్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని మొబైల్ యాప్ ద్వారా తమ ఫోన్‌లో తరచూ చూసుకుండాలన్నారు. గదుల్లో లైట్లు వేసి ఉంచాలన్నారు. మెడలోని బంగారు ఆభరణాలను జాగ్రత్తగా పెట్టుకోవాలని, చీర కొంగుతో కప్పుకోవాలన్నారు. అపార్ట్‌మెంట్లలో భద్రతా సిబ్బంది ఉంటే.. కొత్త వ్యక్తులు వచ్చే సమయంలో వారి వివరాలను రికార్డుల్లో నమోదు చేయించాలన్నారు. కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే దొంగతో ఎక్కువ భద్రత ఉంటుందన్నారు.


విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేసిన అతిథులు

'ఇంధన రంగ అభివృద్ధిలో మహిళా ఇంజినీర్ల భాగస్వామ్యం కీలకం'

నిజాంపేట, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని బీవీఆర్‌ఐటీ ఉమెన్స్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన 8 మంది విద్యార్థినులు ఇటాచీ ఎనర్జీ స్కాలర్ షిప్ పొందారు. ఈ స్కాలర్ షిప్ ద్వారా ప్రతి విద్యార్థికి ఒక ల్యాప్‌టాప్, ప్రతీ సంవత్సరం రూ. 20 వేల ఆర్థిక సాయం, పరిశ్రమకు అవసరమైన నైపుణాలపై ప్రత్యేక శిక్షణ అందిచనున్నారు. ఇందులో భాగంగా శనివారం బీవీఆర్‌ఐటీ ఉమెన్స్ కళాశాలలో విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇటాచీ ఎనర్జీ ఇండియా చీఫ్ టెక్నాలజీ అధికారి (సీటీఓ) అఖిల్ ఉర్ రెహ్మాన్ మాట్లాడుతూ, ఇంధన రంగ అభివృద్ధిలో మహిళా ఇంజనీర్ల భాగస్వామ్యం కీలకమని, విద్యార్థినుల ప్రతిభను వెలుగులోకి తీసుకు రావడానికి ఇటాచీ ఎనర్జీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ వైస్ ప్రెసిడెంట్ మోహన్‌కారడే , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవిఎస్ సునితా, ఫౌండేషన్ సీనియర్ డైరెక్టర్ రమానందనవనం , విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్‌రావు, కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ గురుస్వామిరేవన, శిక్షణ ఫౌండేషన్ సీనియర్ ఆపరేషన్స్ మేనేజర్ కాశీనాథ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.



బెంగళూర్‌లో ఇటీవల నిర్వహించిన నేషనల్ కరాటే పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి పేట్‌బషీరాబాద్ తన కార్యాలయంలో శనివారం అభినందించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి డీసీపీ మాట్లాడారు. విద్యార్థులు చిన్న నాటి నుంచి విద్యతో పాటు ఆటల్లో రాణించి భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో రాణించేందుకు పట్టుదలతో చదవాలన్నారు.

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి)

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



దుండిగల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి నర్సాపూర్ రోడ్డు నుంచి ఓఆర్ఆర్ ఎగ్జిట్-5కు వెళ్లే దారిలో శనివారం గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభించింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సర్వీస్ రోడ్డు పక్కన మృతదేహం పడి ఉందని, మృతుడి వయస్సు 40 ఏళ్లు ఉంటాయని, ఎత్తు 5.5 అడుగులు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతుడు ఖాకీ కలర్ షర్టు, ఫ్యాంట్ ధరించి ఉన్నాడని, చేతిపై కె.చంటి, రమ అని తెలుగులో పచ్చబొట్టు ఉందని మృతుడి ఆచూకీ తెలిసిన వారు 8712567991, 8712663279 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని దుండిగల్ పోలీసులు కోరారు.

అమ్మా.. అనుగ్రహించు

కుత్బులాపూర్‌జోన్‌బృందం, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో దేవీనవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవం గా జరుగుతున్నాయి. ఆలయాలు, మండపాల్లో ప్రతిష్ఠించిన దుర్గాదేవికి భక్తులు కుంకుమార్చన, చండీయాగం వంటి ప్రత్యేక పూజలు చేస్తూ 'అమ్మా.. మమ్ము అనుగ్రహించు, అన్నింటా విజయాలివ్వు' అంటూ వేడుకుంటున్నారు. ఉత్సవాల్లో ఆరవ రోజైన శనివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరిగా, వైష్ణవీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కాగా, అమ్మవారిని ఆయా కాలనీలకు చెందిన వారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు దర్శించుకుంటున్నారు.


పేట్‌బషీరాబాద్ కట్టమైసమ్మ ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న భక్తులు


దూలపల్లిలోని ఆలయంలో లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు


ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ..

బతుకమ్మ ఉత్సవాలు

దుండిగల్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి) : దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, బతుకమ్మ పాటలతో విద్యార్థులు, అధ్యాపకులు అలరించారు. ఈ బతుకమ్మ వేడులతో కళాశాలలో బతుకమ్మ పండుగ వాతావరనం ఏర్పడింది. కళాశాల కోశాధికారి, మల్కాజ్‌గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి, సతీమణి మర్రి మమతా రెడ్డి, కళాశాల డైరెక్టర్ శ్రేయా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, వివిధ విభాల అధిపతులు పాల్గొన్నారు.


దుండిగల్ మున్సిపల్ ఆఫీసులో కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ అధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రెవెన్యూ అధికారి నగేష్‌బాబు, మేనేజర్ లక్ష్మయ్య, మహిళా ఉద్యోగులు

-(దుండిగల్,ఆంధ్రజ్యోతి)


చింతల్‌లోని భాగ్యరథి కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో సిబ్బందితో కాలేజీ యాజమాన్యం



కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శనివారం గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డీసీ మల్లారెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళుర్పించారు.

-కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి)



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కొంపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. డీఈ తిరుపతి, మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

-(పేట్‌బషీరాబాద్- ఆంధ్రజ్యోతి)



దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద ఘన నివాళులర్పిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర నాయక్, రెవెన్యూ అధికారి నగేష్‌బాబు, మేనేజర్ లక్ష్మయ్య తదితరులు.

- (దుండిగల్ - ఆంధ్రజ్యోతి)

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి) : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. జీడిమెట్లలోని బజరంగ్‌హిల్స్‌లో బండి వెంకటేష్ గౌడ్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నాడనే సమాచారంతో అతడి ఇంటిపై పోలీసులు దాడి చేయగా, ఏడు లీటర్ల మద్యం బాటిళ్లు దొరికాయి. పోలీసు ఆ మద్యాన్ని స్వాధీనం చేసుకొని వెంకటేష్ గౌడ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కాలనీ వాసులతో కలిసి ఫ్లైఓవర్ ముందు ఆందోళ చేస్తున్న మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి

ఫ్లైఓవర్ నిర్మాణ జాప్యంపై స్థానికుల నిరసన

నిజాంపేట, సెప్టెంబరు 27 (ఆంధ్ర జ్యోతి) : బాచుపల్లిలో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనుల్లో జాప్యాన్ని నిరసిస్తూ హరితవనం కాలనీ కమాన్ వద్ద పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు శనివారం ధర్నా నిర్వహించారు. బాచుపల్లి 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులపై అధికారులు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ఒక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఫ్లైఓవర్ పూర్తి చేయడానికి కనిష్ట సమయాన్ని ప్రకటించాలని కోరారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ముందే రెండు పక్కలా సర్వీస్ రోడ్డులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బీజేపీ నాయకులు సుబ్బారావు, దాసి నాగరాజు, రచ్చ చక్రధర్, కొండమ నాయుడు, కాలనీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తవ్వి ఇలా వదిలేస్తే ఎలా?


అధికారులు తవ్వి వదిలేసిన గుంత

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని చింతల్ హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి వెనకాల రోడ్డులో ఇటీవల తాగునీటి పైప్‌లైన్ మరమ్మతుల కోసం జలమండలి అధికారులు తవ్వి వదిలేశారు. మర మ్మతులు పూర్తి చేయకుండా వదిలేయడంతో ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో అందులో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని, మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.


బహదూర్‌పల్లి రోడ్డుపై సీఐటీయూ నాయకులతో కలిసి ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

రోడ్డుపై చెత్త వేయొద్దన్నందుకు కార్మికులపై దాడి

- ఒకరికి తీవ్రగాయాలు
- కార్మికుల ధర్నా
- టీ టైమ్ కేఫ్ యజమానిపై కేసు నమోదు

దుండిగల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లిలో పారిశుధ్య కార్మికులపై శనివారం ఉదయం టీ టైమ్ కేఫ్ యజమాని, అతడి కుమారులు దాడి చేసి గాయపర్చారు. దాడికి నిరసనగా తోటి కార్మికులు పెద్ద సంఖ్యలో సీఐటీయూ నాయకులతో కలిసి బహదూర్‌పల్లి ప్రధాన రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ప్రత్యక్ష సాక్షులు, కార్మికుల సమాచారం ప్రకారం.. పారిశుధ్య కార్మికులు దుడ్డు సురేందర్, దుడ్డు బాలమణి, కొమ్ము వెంకటమ్మలు శనివారం ఉదయం 6 గంటలకు బహదూర్‌పల్లి గ్రామ వీధుల్లో చెత్త వూడుస్తున్నారు. వారు టీ టైమ్ కేఫ్ దగ్గరకు వచ్చేసరికి ఆ టీ స్టాల్ యజమాని శ్యామ్ రోడ్డుపై చెత్త వేస్తున్నాడు. దీంతో కార్మికుడు దుడ్డు సురేందర్ చెత్తను మున్సిపాలిటీ బండిలో వేయాలని, రోడ్డుపై వేయొద్దని అన్నాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. తీవ్ర ఆవేశానికి లోనైన శ్యామ్, అతని కుమారులు.. మొత్తం నలుగురూ కలిసి దుడ్డు సురేందర్‌పై విక్షణారహితంగా దాడి చేశారు. అక్కడే ఉన్న ఇద్దరు మహిళా కార్మికులు బాలమణి, వెంకటమ్మలపై కూడా దాడి చేశారు. ఆ ఘర్షణను చూసిన మాజీ వైస్ ఛైర్మన్ పద్మారావు, మాజీ కౌన్సిలర్ భరత్‌కుమారులు గాయపడ్డ కార్మికులను చికిత్స నిమిత్తం ఎస్వీ ఆస్పత్రికి తరలించారు. దాడి ఘటనపై మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. దాడి చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు. కార్మికులపై దాడి చేసిన టీ టైమ్ కేఫ్ నిర్వాహకుడు శ్యామ్‌పై గతంలో దుండిగల్ పోలీస్ స్టేషన్‌కు పలు ఫిర్యాదు అందినట్లు తెలిసింది. కార్మికులపై దాడి ఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని సీఐ సతీష్ తెలిపారు.


చికిత్స పొందుతున్న కార్మికుడిని పరామర్శిస్తున్న గంథ్రాలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

కార్మికుల ధర్నా:

కార్మికులపై దాడి విషయం తెలుసుకున్న తోటి మున్సిపల్ కార్మికులు, సీఐటీయూ నాయకులు బొడిగె లింగస్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. టీ టైమ్ కేఫ్ యజమాని, అతని ముగ్గురు అనుచరులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కిషోర్‌రెడ్డి, కుమార్‌యాదవ్, సాదూయాదవ్, మాజీ సర్పంచ్ మైసగారి శ్రీనివాస్, కార్మికులకు మద్దతుగా నిలిచి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.